బుధవారం
25 మార్చి 2026
సంపుటి: 02 సంచిక:362
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

# ప్రజాస్వామ్యం


తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)


### టెల్ అవీవ్‌పై ఇరాన్ బాంబుల వర్షం

ఆరుగురికి గాయాలు, పలు భవనాలు ధ్వంసం

లెబనాన్ సరిహద్దుల్లో ఐడీఎఫ్ దళాలపై విరుచుకుపడ్డ హిజ్బులా



2లో

## నిరంతరాయంగా తాగునీరు

**2028 నాటికి ప్రతి ఇంటికీ కుళాయి**

**జెజెఎం, రాష్ట్ర ప్రభుత్వం ఎంఒయులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



అమరావతి : ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీటిని నిరంతరాయంగా అందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా 2028 నాటికి రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తామని వెల్లడించారు. జల్ జీవన్ మిషన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఢిల్లీలో మంగళవారం నిర్వహించిన ఎంఒయు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థ కార్యకలాపాలు, నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి 2025 సెప్టెంబరులోనే సమగ్ర విధానాన్ని ప్రకటించినట్లు చెప్పారు. తాగునీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ బాధ్యతను పంచాయతీలకు అప్పగించామన్నారు. జల్ జీవన్ మిషన్ 2028 వరకు కొనసాగిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి కేంద్రం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌ను కోరారు. జల్ జీవన్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం అనంతరం సిఆర్ పాటిల్ మాట్లాడారు. వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న వినతుల మేరకు జల్ జీవన్ మిషన్ 2.0కు అనుమతులిచ్చామని చెప్పారు. 'జల్ జీవన్ మిషన్ కార్యక్రమం మొదటి దశలో 16 కోట్ల గృహాలకు కుళాయిలు ఇచ్చామన్నారు. ప్రాజెక్టులో జరిగిన కొన్ని లోపాలను సవరించి నిర్వహణ కూడా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మరో 3 కోట్ల ఇళ్లకు సురక్షితమైన తాగునీటిని అందించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు డ్వాక్రా మహిళల సేవల్ని వినియోగించుకోవాలని కోరారు. జల్ జీవన్ మిషన్ ద్వారా వివిధ ప్రాంతాల్లో 9 కోట్ల మంది మహిళలకు దూరం నుంచి నీరు తెచ్చుకునే కష్టాలు తప్పుతాయని తెలిపారు. ఢిల్లీలోని కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ కార్యాలయంలో జెజెఎం 2.0పై కేంద్ర -- రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు. తాజా

వివరాలు2లో..



## హోర్ముజ్‌ను తెరిపిద్దాం!

**ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ కాల్**

**శాంతి పునరుద్ధరణకు భారత్ సంపూర్ణ మద్దతు**

**జలసంధి గుండా సురక్షిత ప్రయాణాలు అత్యవసరమన్న మోదీ**

**ఇరాన్‌లోని అజ్ఞాత వ్యక్తితో సంప్రదింపుల్లో ఉన్నామన్న ట్రంప్**

న్యూఢిల్లీ, : ప్రధాని నరేంద్ర మోదీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచే ప్రాముఖ్యతపై చర్చించారని భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ మంగళవారం సామాజిక మాధ్యమం వేదికగా ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రకటించారు. ఇరువురి మధ్య పశ్చిమాసియా లో ని పరిస్థితిపై అభిప్రాయాలను పంచుకున్నామని తెలిపారువీలైనంత త్వరగా ఉద్రిక్తతల ను తగ్గించి, శాంతిని పునరుద్ధరించడానికి భారతదేశం సంపూర్ణ మద్దతు ఇస్తుందని వివరించారు. హోర్ముజ్ జలసంధి తెరిచి, సురక్షి తంగా అందుబాటులో ఉండేలా చూడటం ప్రపంచం మొత్తానికి అత్యవసరమన్నారు. శాంతి, స్థిరత్వం దిశగా చేపట్టే ప్రయత్నాల గురించి సంప్రదింపులు కొనసాగించడాన్ని భారత్ అంగీకరిస్తుందని ప్రధాని మోదీ తెలిపాంపశ్చిమాసియాలో ఉద్రిక్తతల అనంత రం తొలిసారిగా ట్రంప్ ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. సోమవారం ఐదురోజు ల యుద్ధ విరమణ ప్రకటించిన మరుసటి రోజే ట్రంప్ మోదీకి ఫోన్ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. శాంతినెలకొల్పేందు కు ఇరాన్‌లోని అజ్ఞాత, అత్యున్నత భా వాలు కలిగిన వ్యక్తితో తాము సంప్రదింపుల్లో ఉన్నామని ట్రంప్ ప్రకటించారు. కానీ ఆ నాయకు డు మొజ్తాబా ఖమేనీ కాదన్నారు.కాగా ఆ వ్యక్తి ఇరాన్ పార్లమెంట్ అధ్యక్షుడు మహమ్మ ద్ బాగేర్ అయి ఉంటాడని అంతర్జాతీయ మీడియా పేర్కొంటుంది. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం ఇటీవల అమెరికా ఉన్నతాధికారి స్టీవ్ విట్కాఫ్, ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగాచ్చీలు ఇటీవల ఫోన్ లో నేరుగా సంభాషించినట్లు తెలుస్తుంది.

## క్రైస్తవంలోకి మారితే.. ఎస్సీ హోదా కోల్పోతారు

**హిందూ, బౌద్ధం, సిక్కు**

**మతం స్వీకరిస్తేనే ఎస్సీ హక్కులు యథాతథం**

**క్రైస్తవంలో కులవ్యవస్థ లేదు**

**పాస్టర్‌గా పనిచేస్తున్న వ్యక్తి పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు**



హైదరాబాద్, : హిందూ మతంలో ఎస్సీలుగా ఉన్నవారు క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారని సుప్రీంకోర్టు మంగళవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతంలోకి మారితేనే ఎస్సీ హోదాకు అర్హులు అని పేర్కొంది. క్రైస్తవంలోకి మారి పాస్టర్‌గా పనిచేస్తున్న ఏపీకి చెందిన వ్యక్తి

వివరాలు2లో..

### పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై ప్రధాని కీలక ప్రకటన



2లో

## ఎంత చెప్పినా మారరా?

**సీఎం చంద్రబాబు హెచ్చరించే పరిస్థితి ఎందుకొస్తోంది**

**ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



అమరావతి: కొందరు ప్రజాప్రతినిధులపై అవినీతి ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయని, ఎంత చెప్పినా వారిలో మార్పు రావట్లేదని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోపణలపై సీఎం చంద్రబాబు హెచ్చరించే వరకు పరిస్థితిని ఎందుకు తెచ్చుకుంటున్నారని నిలదీశారు. మంగళవారం విజయవాడలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలతో సమావేశం సందర్భంగా పలువురి తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. 'కొందరు ఎమ్మెల్యేలు పరిశ్రమల్లో జరిగే ప్రమాదాల్ని బూచిగా చూపి బెదిరిస్తున్నారు. ప్రజాప్రతినిధులు వసూళ్లు చేస్తున్నారని పరిశ్రమల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రానికి పరిశ్రమలు తేవడానికి ఎంతో కష్టపడుతున్నాం. మిమ్మల్ని నమ్మి టికెట్లు ఇచ్చాం. ఇలా చేస్తే పార్టీ గౌరవానికి భంగం కలిగించిన వారవుతారు' అని స్పష్టం చేశారు.

## అన్నాడీఎంకే ఉచితాల మ్యానిఫెస్టో విడుదల



చెన్నై, : రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఉచితంగా ఫ్రిజ్, ఏడాదికి మూ డు గ్యాస్ సిలిండర్లను అందజేస్తామని ఏఐడీఎంకే ప్రకటించింది. మంగళవారం చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎడప్పాడి పళనిస్వామి ప్రముఖులతో కలిసి మ్యానిఫెస్టో విడుదల చేశారు. బ్యాంకుల నుంచి తీసుకున్న విద్యారుణాలను మాఫీ చేస్తామని, ప్రతి కు టుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం, రేషన్ కార్డు ఉన్నవారికి బియ్యంతోపాటు, కిలో పప్పు, కిలో మంచినూనె అందజేస్తామని, జల్లికట్టు యోధుల కుటుంబాలకు రూ. 10 లక్షల ఆర్థిక సాయం,సామాజిక భద్రతా పింఛను రూ.2వేలకు పెంచుతామని అందులో ప్రకటించారు. మహిళల మాదిరిగానే పురుషులకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని

వివరాలు2లో..

### ఎమ్మెల్యేలు పేర్లు ఇస్తే సరే... లేకపోతే పార్టీ నిర్ణయమే ఫైనల్

**మార్కెట్ కమిటీలు, పీఏసీఎస్‌ల అధ్యక్షుల నియామకంపై లోకేశ్**



2లో

## త్రివిధ దళాలు సిద్ధంగా ఉండాలి

**కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్**

**పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో, త్రివిధ దళాల ఉన్నతాధికారులతో భేటీ**



న్యూఢిల్లీ, : భారత్ త్రివిధ దళా లు ప్రతికూల పరిస్థితుల్లోనూ సంసిద్ధంగా ఉం డాలని, శత్రువులను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. పశ్చిమాసియా దేశాల్లో సంఘర్షణ, ఇటీవల పాక్ మంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యల నేపథ్యంలో రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మంగళవారం భద్రతాదళ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, జనరల్ ఉపేంద్ర

వివరాలు2లో..

## తగ్గిన విదేశీ పెట్టుబడులు

**-కొత్తవి రావడం లేదు - ఉన్నవి వెళ్లిపోతున్నాయి**

**నికర ఎఫ్‌డిఐల్లో భారీ పతనం -ఆర్‌బిఐ నివేదిక వెల్లడి**




2లో

## నిరంతరాయంగా తాగునీరు

మొదటి పేజీ తరువాయి


ఎంఓయుతో మౌలిక సదుపాయాల కల్పన, పంచాయతీల ఆధ్వర్యాన కుళాయిల నిర్వహణ వ్యవస్థ బలోపేతం కానుంది. ఢిల్లీలో ఎంఒయు కార్యక్రమానికి కేంద్ర జల్ శక్తి కార్యదర్శి అశోక్ కుమార్ మీనా, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ తదితర ఉన్నతాధికారులు హాజరుకాగా, అమరావతి నుంచి వర్చువల్‌గా డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు.

## అన్నాడీఎంకే ఉచితాల మ్యానిఫెస్టో విడుదల

మొదటి పేజీ తరువాయి

తీసుకొస్తామని, రూ. 25వేల రాయితీతో 5 లక్షల మంది మహిళా ఉద్యోగులకు ద్విచక్ర వాహనాలు అందిస్తామని ప్రకటించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణం లో ఏఐడీఎంకే విడుదల చేసిన మ్యానిఫెస్టోతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కినట్లయ్యింది.

## మహిళా రిజర్వేషన్లపై అఖిలపక్షం



న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ చట్టానికి రాజ్యాంగ సవరణ తీసుకురావడానికి ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సవరణలు చేయాలనుకుంటుందో వివరిస్తూ, వెంటనే ఒక సవివరమైన నోట్‌ను సమర్పించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుకు రాసిన లేఖలో రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, 'నారీ శక్తి వందన అధానియం' (106వ రాజ్యాంగ సవరణ)ను ఎలా అమలు చేయాలనుకుంటున్నారనే దానిపై ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని, దానిపై వివరంగా చర్చించాలని డిమాండ్ చేశారు. 'జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన వంటి ప్రక్రియలను పూర్తి చేయకుండానే వచ్చే ఏడాది మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలన్నది ప్రభుత్వ చర్య. ఈ రాజ్యాంగ సవరణను ఆమోదింపజేయడంలో ప్రతిపక్షం సహాయపడాలి' అని ఖర్గేను కిరణ్ రిజిజు కోరారు. దీనికి ప్రతిస్పందనగా, ప్రతిపక్ష వైఖరిని స్పష్టం చేస్తూ మంత్రికి ఖర్గే లేఖ రాశారు. రిజిజుతో పాటు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఈ విషయంలో కొన్ని ప్రతిపక్ష పార్టీల మద్దతు కోరారు. అమిత్ షా, ఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఒవైసి, ఎన్‌సిపి శరద్ పవార్ వర్గం నాయకుడు సుప్రియా సులే తదితరుల సహాయం కోరారు. ప్రతిపక్షాలతో ఎలాంటి ముఖ్యమైన చర్చలు జరపకుండా, వీలైనంత త్వరగా సవరణకు సంబంధించిన రెండు బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టాలన్నది కేంద్ర ప్రభుత్వం యోచి స్తోంది. కేంద్ర మంత్రివర్గం త్వరలో ఈ బిల్లులను ఆమోదించే అవకాశం ఉంది. శుక్రవారం నాటికి ఈ బిల్లులను ప్రవేశ పెట్టాలని ఉద్దేశించినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు కూడా తెలి పాయి. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడానికి బదులుగా, ప్రతిపక్ష పార్టీ నాయకులతో ఒకరితో ఒకరు చర్చలు జరిపి మద్దతు కూడగట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందిట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) సవరణ బిల్లు ఆమోదందేశంలోని ట్రాన్స్‌జెండర్ వర్గం హక్కులను ఉల్లంఘించే వివాదాస్పద నిబంధనలున్న 'ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) సవరణ బిల్లు' లోక్‌సభలో ఆమోదం పొందింది. ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య ఈ వివాదాస్పద బిల్లు మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ట్రాన్స్‌జెండర్ నిర్వచనాన్ని మార్చే, ఇప్పటికే ఉన్న అన్ని హక్కులనూ ఉల్లంఘించే నిబంధనలున్న ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. ఒక వ్యక్తి ట్రాన్స్‌జెండర్ అని వైద్య మండలి, జిల్లా మెజిస్ట్రేట్ ధృవీకరించాలనే నిబంధనతో సహా, ఈ బిల్లులోని నిబంధనలు సామాజిక న్యాయాన్ని బహిరంగంగా ఉల్లంఘించడమేనని ప్రతిపక్ష సభ్యులు స్పష్టం చేశారు. ట్రాన్స్‌జెండర్ వర్గాన్ని సంప్రదించకుండా కొత్త చట్టాన్ని తీసుకురావడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ప్రతిపక్షాలు ఆరోపించాయి. అదే సమయంలో, ఈ కొత్త బిల్లు కొత్త చరిత్రను లిఖిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంటోంది. ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన రెండు సవరణలు మూజువాణి ఓటుతో తిరస్కరించారు.

## కార్పొరేషన్లలో వార్డుల సంఖ్య పెంపు

–అమరావతి బ్యూరో : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల సంఖ్యను పెంచుతూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ మంగళవారం జిఓ నెం.65ను జారీ చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం రెండు లక్షల లోపు జనాభ ఉన్న కార్పొరేషన్లలో 60 వార్డులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.15 లక్షల పైన జనాభా ఉన్న నగరాల్లో గరిష్టంగా 120 వార్డులను ఏర్పాటు చేసింది. 2నుండి3 లక్షల లోపు జనాభా ఉన్న కార్పొరేషన్లకు 62,మూడు నుండి నాలుగు లక్షల జనాభా ఉన్న నగరాలకు 66, ఐదు లక్షల లోపు ఉంటే 68, ఆరు లక్షల లోపు జనాభా ఉన్న నగరాలకు 72, 10 లక్షల లోపు జనాభా ఉంటే 76, 15 లక్షల లోపు జనాభా ఉన్న నగరాలలో 86 వార్డులను ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత కార్పొరేషన్ల కాలపరిమితి ముగిసిన తరువాత ఈ ఉత్తర్వులు అమలులోకి వస్తాయి.

## పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై ప్రధాని కీలక ప్రకటన

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్యసభలో ప్రకటించారు. గల్ఫ్ దేశాల్లో సుమారు కోటి మంది భారతీయులు పనిచేస్తున్నారని, భారతీయుల జీవనోపాధికి రక్షణ కల్పించడం అత్యంత ఆందోళన కలిగించే అంశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిలో అనేక నౌకలు చిక్కుకున్నాయని, నిలిచిపోయిన నౌకల్లో భారతీయ సిబ్బంది చాలామంది చిక్కుకున్నారని ఆయన తెలిపారు.క్లిష్ట సమయంలో అంతా ఒక్కటై చర్చించడం అత్యావశ్యకం, ఎంత క్లిష్టమైన సమస్యకైనా పరిష్కారం ఉంటుందన్నారు. సమస్యకు చక్కని పరిష్కారమే కీలక అంశమని, భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకోవడంతో 375000 మంది స్వదేశానికి సురక్షితంగా తిరిగి వచ్చారని మోదీ వెల్లడించారు. భారత్ కు వచ్చే నౌకల మార్గం సుగమానికి అన్ని చర్యలు అని, ఇప్పటికే హర్మూజ్ జలసంధి నుంచి కొన్ని నౌకలు దాటివచ్చాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్యేలు పేర్లు ఇస్తే సరే... లేకపోతే పార్టీ నిర్ణయమే ఫైనల్

అమరావతి: రాష్ట్రంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీ ఎస్)అధ్యక్షులు వంటి పోస్టులకు ఎమ్మెల్యేలు పేర్లు సూచిం చకపోతే... పార్టీనే ఒక నిర్ణయం తీసుకుని నియామకాలు పూర్తి చేస్తుందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఆ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని పార్టీ యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆయన మంగళవారం తెదేపా కేంద్ర కార్యాలయ బ్యాక్ ఆఫీస్ సిబ్బందితో భేటీ అయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ డ్రగ్స్ వ్యవహారంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ తన వివరణను సీల్డ్ కవర్‌లో ఇచ్చారని లోకేశ్‌కి వివరించారు. నియోజకవర్గాల పునర్విభజన జరగనున్న నేపథ్యంలో దానిపై పార్టీపరంగా అవసరమైన కసరత్తు చేసేందుకు ప్రత్యేక కమిటీని నియమించాలని లోకేశ్ సూచించారు. ఈ నెల 29న పార్టీ ఆవిర్భావ సభను ప్రతి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. 1983 నుంచి పార్టీకి సేవలందిస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తల్ని ఆ సందర్భంగా సత్కరించాలన్నారు. ఆ రోజున పార్టీ కేంద్ర కార్యాలయంలో 3 వేల మందితో కార్యక్రమం నిర్వహించనున్నారు.

# తగ్గిన విదేశీ పెట్టుబడులు

ముంబయి : భారత ఆర్థిక వ్యవస్థ బ్రహ్మాండంగా ఉందని, ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి విదేశీ పెట్టుబడిదారులు బారులు తీరుతున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న భారీ ప్రచారానికి క్షేత్ర స్థాయిలో వాస్తవాలకు పొంతన ఉండటం లేదు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారమే కొత్త విదేశీ పెట్టుబడుల రాక భారీగా తగ్గిపోగా, ఇప్పటికే దేశంలో ఉన్నవి సైతం వేగంగా వెనక్కి వెళ్లిపోతున్నాయి. దీంతో వరుసగా ఐదో నెలయైన 2026 జనవరిలోనూ నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో భారీ పతనం చోటుచేసుకుంది. ఈ నెలలో భారత్‌లోకి వచ్చిన పెట్టుబడుల కంటే.. ఇక్కడి నుంచి విదేశాలకు వెళ్లిన పెట్టుబడులే ఏకంగా 1.4 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.13వేల కోట్లు) ఎక్కువగా ఉన్నట్లు ఆర్‌బిఐ తేల్చింది. భారతీయ కంపెనీలు విదేశాల్లో పెట్టే పెట్టుబడులు 5.4 శాతం పెరిగి 2.1 బిలియన్ డాలర్లకు చేరాయి. అత్యధికంగా అమెరికా, సింగపూర్, బ్రిటన్, యుఎఇలకు భారత పెట్టుబడులు తరలిపోయాయిమరోవైపు భారత్‌లో వ్యాపారం చేస్తున్న విదేశీ కంపెనీలు తమ నిధులను వెనక్కి తీసుకోవడం లేదా పెట్టుబడుల ఉపసంహరణ ఏకంగా 97.3 శాతం పెరిగి 4.9 బిలియన్లకు చేరింది. ఫలితంగా నికర ఎఫ్‌డిఐ మైనస్ 1.4 బిలియన్లుగా నమోదయ్యింది. ఇది అక్టోబర్ 2025 తర్వాత అత్యంత తక్కువ స్థాయి. కొత్తగా వస్తున్న ప్రతి రూపాయి కంటే వెనక్కి వెళ్తున్న నిధులు దాదాపు రెట్టింపుగా ఉన్నాయని స్పష్టమవుతోంది. గత ఏడాది జనవరితో పోలిస్తే కొత్తగా వచ్చే స్థూల ఎఫ్‌డిఐల రాకలోనూ 7 శాతం క్షీణించి 5.7 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇది అంతర్జాతీయ ఇన్వెస్టర్లలో భారత మార్కెట్‌పై అనాసక్తిని వెల్లడిస్తోంది.

సురక్షిత మార్కెట్లకు తరలింపు..

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ మేఘాలు, మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల వల్ల పెట్టుబడిదారులు రిస్క్ తీసుకోవడానికి వెనుకాడటమే కాకుండా తమ నిధులను సురక్షితమైన మార్కెట్లకు తరలిస్తున్నారు. దీనివల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) కూడా మార్చిలో నికర విక్రయదారులుగా మారిపోయారని ఆర్‌బిఐ నివేదిక స్పష్టం చేసింది. మ్యానుఫ్యాక్చరింగ్, కంప్యూటర్ సర్వీసెస్, విద్యుత్, ఇతర ఇంధన రంగాలు, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటివి మొత్తం పెట్టుబడులలో 60 శాతం వాటాను కలిగి ఉన్నాయి. తయారీ, కంప్యూటర్ సేవల రంగాలు కొంతవరకు పెట్టుబడులను ఆకర్షిస్తున్నప్పటికీ, పెట్టుబడుల ఉపసంహరణ వేగం పెరగడం భారత రూపాయి విలువపై, విదేశీ మారక నిల్వలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

## టెల్ అవీవ్‌పై ఇరాన్ బాంబుల వర్షం

టెల్ అవీవ్, మార్చి 24: ఇజ్రాయెల్ లోని పలు ప్రాంతాలపై ఇరాన్ బాంబుల వర్షం కురిపించింది. మంగళవారం టెల్ అవీవ్ సహా నాలుగు వేర్వేరు ప్రదేశాల్లో ఇరాన్ బాంబులతో విరుచుకుపడింది. క్షిపణి దాడుల్లో పలు బహుళ అంతస్తుల భవనాలు నేలమట్టం కాగా, పలు భవనాలు భారీగా దెబ్బతిన్నాయని, ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయని ఇజ్రాయెల్ అధికారి మాగెన్ డేవిడ్ అడోమ్ తెలిపారు.ఈ దాడుల్లో ఆరుగురికి గాయాలయ్యాయన్నారు. కాగా టెల్ అవీవ్ పలు భవనాల్లో చిక్కుకున్న వారికోసం గాలింపు చర్యలు చేపట్టామని ఇజ్రాయెల్ అగ్నిమాపక శాఖ ప్రకటించింది. టెల్ అవీవ్ లో సుమారు వంద కేజీల పేలుడు పదార్థాలతో నష్టం వాటిల్లిందని అధికారులు ప్రకటించారు. లెబనాన్ సరిహద్దుల్లోని ఐడీఎఫ్ స్థావరాలపై హిజ్బుల్లా దాడులను తీవ్రతరం చేసిందికాగా ఈ రోజు వరకు జరిగిన యుద్ధంలో 4,829 మందికి గాయాలయ్యాయని, 111 మంది ఇంకా చికిత్స పొందుతున్నారని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఓ వైపు ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య సంఘర్షణల తగ్గుదలకు చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు ఐదు రోజులపాటు యుద్ధ విరమణ అని ట్రంప్ ప్రకటించారు.మంగళవారం ఉదయం ఇరాన్ లోని పవర్ స్టేషన్ బయట అమెరికా క్షిపణులను ప్రయోగించింది. మరోవైపు అమెరికాతో ఎలాంటి చర్చలు జరిపేది లేదని ఇరాన్ చెబుతోంది. తమ డిమాండ్లకు అంగీకరిస్తేనే చర్చలు సాధ్యమని కుండబద్ధలు కొడుతోంది. ఇంకోవైపు ఇరాన్ ఇజ్రాయెల్ పై భారీ క్షిపణులతో విరుచుకుపడుతుంది.

## క్రైస్తవంలోకి మారితే.. ఎస్సీ హోదా కోల్పోతారు

మొదటి పేజీ తరువాయి

పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించిందిఏపీలోని –బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం గ్రామానికి చెంది న ఎస్సీ అయిన చింతాడ ఆనంద్ కొన్ని సంవత్సరాల క్రితం పాస్టర్‌గా మారి, గ్రామంలో చర్చి నిర్వహిస్తున్నాడు. అయి తే చర్చి నిర్వహణకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవని గ్రామానికి చెందిన అక్కల రామిరెడ్డితో పాటు పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయి తే అక్కల రామిరెడ్డి, ఇతరులు తనపై దాడి చేశారని, తనతోపాటు తన కుటుంబాన్ని చంపేస్తానని బెదిరిస్తూ కులం పేరుతో దూషించారని, వారిపై ఆనంద్ అట్రాసిటీ చట్టం కింద పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారఅయితే ఆనంద్ ఎస్సీ నుంచి క్రైస్తవంలోకి మారినందున రాజ్యాంగం ప్రకారం ఎస్సీ హక్కులు పొందలేడని, క్రైస్తవంలో కులాలు ఉండవని పేర్కొంటూ తమపై పెట్టిన అట్రాసిటీ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి తోపాటు ఇతరులు ఏపీ హైకోర్టును ఆశ్ర యించారు. పుట్టుకతో హిందువు అయి నా.. క్రైస్తవం స్వీకరించడంతో అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆనంద్‌కు వర్తించవని, రామి రెడ్డి తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారుఆనంద్ క్రైస్తవం స్వీకరించడంతో, ఆయన షెడ్యూల్ కులానికి చెందడని వారు పేర్కొన్నారు. ఆ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని, హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారు మాత్రమే ఎస్సీ హక్కులు పొందేందుకు అర్హులంటూ తీర్పునిచ్చింది. ఎస్సీ సర్టిఫికెట్ ఉన్నంత మాత్రన అట్రాసిటీ చట్టం నుంచి రక్షణ పొందలేరని పేర్కొందిఈ తీర్పును సవాల్ చేస్తూ 2025 మేలో ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని స్పష్టం చేస్తూ తీర్పునిచ్చింది.హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని ఎస్సీలు క్రైస్తవం స్వీకరిస్తే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పదేళ్లుగా పాస్టర్‌గా పనిచేస్తున్న ఆనంద్.. తిరిగి హిందువుగా మారనందున ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది.

## త్రివిధ దళాలు సిద్ధంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ద్వివేది, ఎడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి, డీఆర్డీఓ చైర్మన్ డాక్టర్ సమీర్ కామత్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఒకరోజు ముందే ప్రధాని నరేంద్ర మోదీ లోక్ సభలో ప్రసంగంపై కూడా అధికారులకు పలు సంకేతాలను వివరించారు. పశ్చి మాసియా సంక్షోభంపై ఆందోళన వ్యక్తం చేశా రుపరిస్థితులు ఎక్కువకాలం ఇలాగే కొనసాగితే భారత్ సన్నద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పశ్చిమాసియా దేశాల మధ్య యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నప్పటికీ సంఘర్షణ మరింత పెరిగేందుకు ఆస్కారం లేకపోలేదన్నారు. ఈ నేపథ్యంలో తీర రక్షణ దళాలు, సరిహద్దు దళాల్లో సమన్వయం, సన్నద్ధత అత్యంత అవసరమన్నారు. హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు, ఆయతుల్లా ఖమేనీ మృతి, పూటకోమారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట మారుస్తుండడంతో ఇంకా ఉపద్రవం పొంచి ఉండే ఆస్కా రం లేకపోలేదనే అభిప్రాయాన్ని రాజ్ నాథ్ సింగ్ వ్యక్తం చేశారు. దేశంలో పలువురు ఉగ్రవాద సానుభూతి పరుల అరెస్టులు, సరిహద్దు ప్రాంతాల్లోని అప్రమత్తతపై ఆరా తీశారు. నిఘాను కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. మోదీ నేతృత్వంలోని భద్రతా దళాలు అన్నివేళలా, ఎలాంటి పరిస్థితులైనా ధీటుగా ఎదుర్కొ నేందుకు సంసిద్ధంగా ఉండాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ త్రివిధ దళాల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

పంటలను కనీస

## మద్దతు ధరకు కొనాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**

**30 నుంచి నిరసన కార్యక్రమాలకు పిలుపు**



అమరావతి : యుద్ధాన్ని సాకుగా చూపి, పంటలకు ఉన్న ధరలను తగ్గించి, దళారులు కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వమే పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఎపి రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. అమెరికా, ఇజ్రాయిల్ కలిపి ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం, రైతాంగంపై ప్రభావం అనే అంశంపై విజయవాడలోని బాలోత్సవ భవనంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యుద్ధం కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇరాన్‌పై అమెరికా చేస్తున్న యుద్ధాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ.. అమెరికాపై ఒత్తిడి తేవాలని సూచించారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ.. యుద్ధం ఇతర కారణాలు వల్ల అనేక పంటలకు ధరలు తీవ్రంగా పడిపోయాయని తెలిపారు. ఒకవైపు పెట్టుబడులు విపరీతంగా పెరిగి నష్టాలతో సాగు చేస్తున్న రైతాంగానికి, యుద్ధం గోరుచుట్టుపై రోకటి పోటులా తయారైందని పేర్కొన్నారు. ఈ సమయంలో రైతాంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోకపోతే సాగుదారులందరూ తీవ్ర నష్టాలకు గురికావాల్సి వస్తుందన్నారు. మొక్కజొన్న క్వింటా రూ.2,400 మద్దతు ధరగా ప్రకటించారని, కానీ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో వ్యాపారస్తులు సిండికేట్ అవ్వడం, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో కేవలం రూ.1,500 నుంచి రూ.1,700 మధ్య కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. ఇతర పంటల పరిస్థితి ఇదేవిధంగా ఉందన్నారు. యుద్ధం కారణంగా ఓడరేవుల్లోనూ కంటైనర్లు ఆగిపోయాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కనీస మద్దతు ధరలకు అన్ని పంటలనూ కొనుగోలు చేయడానికి కావాల్సిన నిధులు, ఇతర ఏర్పాట్లు చేయాలని కోరారు.ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేసేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. యుద్ధం సాకుతో రైతుల పొట్టగొట్టి దళారులు జేబులు నింపుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరుతూ, ఈ నెల 30వ తేదీ నుంచి ప్రతిరోజూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో రైతాంగం

## ముస్తాబుతో ఆరోగ్యవంతమైన జీవితం

**సుందరంగా ముస్తాబైన వప్పంగి గ్రామం**

**ముస్తాబు పాఠశాలను**

**సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యం/గుమ్మలక్ష్మిపురం, మార్చి 24 : వప్పంగి గ్రామాన్ని అత్యంత సుందరంగా, పండుగ వాతావరణం ఉట్టిపడేలా ముస్తాబు చేశారని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికే వ్యక్తిగత, కుటుంబ, గ్రామ ముస్తాబు కార్యక్రమమని తెలిపారు. గ్రామంలో ముస్తాబు అయిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను చూసి ఆయన ప్రశంసలు కురిపించారు. మంగళవారం గుమ్మలక్ష్మిపురం మండలంలోని వప్పంగి గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని మరియు పాఠశాలను ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన అధికారులను, స్థానిక ప్రజలను కలెక్టర్ అభినందించారు. పరిశుభ్రమైన వాతావరణం, ముస్తాబైన వీధులు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పాఠశాల సందర్శనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించేందుకు పలు ప్రశ్నలు అడగగా, విద్యార్థులు చురుగ్గా సమాధానాలు చెప్పారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు 'మన్యం డాన్స్', 'ఆనందలహరి' వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. కళల పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులతో కలిసి పాటలు పాడించి, వారితో డాన్స్ చేయించి కొత్త ఉత్సాహాన్ని నింపారు. అంతకుముందు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, విద్యా శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.విజయ భాస్కర్, జిల్లా విద్యా శాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, ఐసీడిఎస్, డ్వామా పీడీలు టి.కనకదుర్గ, కె.రామచంద్రరావు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి ఎస్. మన్మధరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహం పెట్టి ఆటో స్టాండ్ లేకుండా చేసి కార్మికులను రోడ్డును పడేయవద్దు



ప్రజాస్వామ్యం/సాలూరు మార్చి 24: సాలూరు పట్టణం తాసిల్దార్ కార్యాలయం సెంటర్ వద్ద 20 ఏళ్లగా ఉన్న ఆటో స్టాండ్ ను అర్థాంతరంగా తొలగించి కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ గారి విగ్రహం పెట్టాలని నిర్ణయించడం సరికాదని ఆటో కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు అంపోలు సతీష్, పువ్వల సోమేష్ మాట్లాడుతూ సాలూరు పట్టణం , మామిడిపల్లి, బాగువలస, బోరబంద ప్రాంతాలకు చెందిన సుమారు 450 కుటుంబాలు గత 20 సంవత్సరాలుగా ఆటో స్టాండ్ ఆధారంగా జీవిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అర్థాంతంగా ఎన్టీఆర్ గారి విగ్రహం పెట్టాలని నిర్ణయం చేయడం సాలూరు మున్సిపల్ కమిషనర్ గారు స్థల పరిశీలన చేయడం ఈరోజు పనులు చేయడం ఎటువంటి ఆధారం లేని ఆటో కార్మికులను రోడ్డును పడేయడమే అని అన్నారు. విగ్రహం ఏర్పాటు వలన ట్రాఫిక్ సమస్య ఎక్కువ అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఆటో కార్మికులకు ఇబ్బంది లేకుండా పట్నంలో ప్రత్యామ్నాయ స్థలంలో ఎన్టీఆర్ గారి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సాలూరు పట్టణ సీఐ, అధికారులు, కూటమి నాయకులు కార్మికులతో వచ్చి చర్చించి కార్మికులకు ఇబ్బంది లేకుండా వారి జీవన విధానానికి నష్టం లేకుండా ఆటో స్టాండ్ యధావిధిగా ఇక్కడే ఉండేటట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఆటో కార్మికులు జీవన విధానానికి ఎటువంటి నష్టం జరిగిన ఆందోళన పోరాటాలకు సిద్ధపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గొర్లె రమేష్, సంతోష్ , ఎం అప్పారావు , శ్రీనివాస్ నాయుడు, ఉమా పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు. పోరాటానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు పాల్గొని మద్దతు తెలిపారు.

## జాబ్ క్యాలెండర్ పచ్చి దగా

**నియోజకవర్గ యువజన విభాగ కన్వీనర్ కే. పైడిపునాయుడు**



ప్రజాస్వామ్యం/ గజపతినగరం:

కూటమి ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అంతా పచ్చి దగా అని, మోసపూరితమైనదని వైకాపా నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ కే. పైడిపు నాయుడు, ఉపాధ్యక్షులు మంత్రి క్రాంతి కుమార్ విమర్శించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల ముందు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి రెండేళ్ల తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతను నిరాశపరిచారు అన్నారు .లక్షల్లో ఖాళీలు ఉండగా ఉమ్ముతడిగా ఖాళీలు చూపించి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ను రీ షెడ్యూల్ చేయాలన్నారు.జగన్మోహన్ రెడ్డి హయాంలో 1,30,000 పోస్టులు ఒకేసారి భర్తీ చేయగా, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో 16 వేల డీఎస్సీ పోస్టులు మాత్రమే చేసిందన్నారు. ప్రభుత్వము జాబ్ క్యాలెండరు రీ షెడ్యూల్ చేయకపోతే యువత తరపున పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గజపతినగరం, దత్తిరాజేరు మండలాల యువజన కన్వీనర్లు కర్రీ లక్ష్మణ , దత్తి చిరంజీవి , గజపతినగరం ఉప సర్పంచ్ కర్రి రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 29తో ధాన్యం కొనుగోలు కేంద్రాల మూసివేత

**జాయింట్ కలెక్టర్ సి.ఎస్వంత్ కుమార్ రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 24: పార్వతీపురం మన్యం జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని జాయింట్ కలెక్టర్ సి.ఎస్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతున్న అన్ని రైతు సేవా కేంద్రాలను ఈ నెల 29వ తేదీ సాయంత్రంతో మూసివేయనున్నట్లు జెసి ఒక ప్రకటనలో తెలిపారురికార్డు స్థాయిలో కొనుగోళ్లుఈ ఖరీఫ్ సీజన్లో జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 281 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం భారీ ఎత్తున ధాన్యం సేకరించింది. ఇప్పటివరకు మొత్తం 2.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, లక్ష్యానికి అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేసి. ?నేరుగా రైతుల ఖాతాల్లోకే నగదు ?ధాన్యం విక్రయించిన రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో జిల్లా యంత్రాంగం పారదర్శకతను పాటించింది. ?మొత్తం చెల్లింపులు: రూ. 617 కోట్లు. ?లబ్ధి పొందిన రైతులు: 42,309 మందికి ఈ మొత్తాన్ని ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే జమ చేయడం జరిగింది.?రైతులకు తుది అవకాశం ?ఖరీఫ్ పంటకు సంబంధించిన ధాన్యం ఇంకా ఎవరైనా రైతుల వద్ద మిగిలి ఉన్నట్లయితే, వారు వెంటనే స్పందించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మార్చి 29 గడువు లోపల సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి, మద్దతు ధరను పొందవలని, గడువు ముగిసిన తర్వాత కొనుగోలు కేంద్రాలు పనిచేయవని స్పష్టం చేశారు.

# సచివాలయ సిబ్బంది ప్రజలతో మమేకం కావాలి

**రాజాంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**

**జిల్లా కలెక్టర్ - ఎస్.రాంసుందర్ రెడ్డి**



ప్రజాస్వామ్యం /రాజాం, (విజయనగరం):

ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని, సచివాలయ సిబ్బంది తరచూ ప్రజలతో మమేకం కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాజాంలో పర్యటించారు. మున్సిపాల్టీలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆయన లచ్చయ్యపేట-1, సారధి మిత్తిరెడ్డి వీధి సచివాలయాలను తనఖీ చేశారు. సిబ్బంది హాజరును, రికార్డులను తనిఖీ చేశారు. వివిధ ప్రభుత్వ



కార్యక్రమాలను అమలు చేయడంలో, ప్రభుత్వ సేవలను అందించడంలో వెనుకబడ్డ ఇక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపర్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ, పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్లు, త్రాగునీటి సరఫరా, వాట్సాప్ గవర్నెన్ సేవలపై ఆరా తీశారు. సేవలను మరింత మెరుగు పరచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపర్చాలని, దీనికోసం ప్రజలతో మమేకమై, వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ:

రాజాం పట్టణంలోని సారధి అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను,



స్టాకును తెలుసుకున్నారు. పిల్లలకు ఇస్తున్న పోషకాహారం, వారి ఆరోగ్య పరిస్థితులు గురించి ఆరా తీశారు. చిన్నారులతో మాట్లాడి వారి అవగాహనా స్థాయిని పరిశీలించారు. సకాలంలో సక్రమంగా పోషకాహారాన్ని అందించాలని అంగన్వాడీ వర్కర్ను ఆదేశించారు. చక్కని సేవలను అందించడం ద్వారా ప్రజల సంతృప్త స్థాయిని మెరుగుపర్చాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో తాహసీల్దార్ ఎం.రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మిమ్స్ అకడమిక్ డైరెక్టర్ ప్రొ. వేణుగోపాలరావుకు ప్రతిష్టాత్మక అవార్డు

(ప్రజాస్వామ్యం) నెల్లిమర్లలోని మిమ్స్ వైద్య కళాశాల అకడమిక్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ వేణుగోపాలరావు తన్నీరు కు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించింది. అనస్థీషియా వైద్య శాస్త్ర బోధన విభాగంలో వేణుగోపాలరావు అందిస్తున్న విశేష సేవలను తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ కేంద్రంగా పనిచేస్తున్న నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్ పెన్యూర్షిప్ డెవలప్మెంట్ (ఎన్. ఎఫ్. ఇ. డి సంస్థ ప్రతినిధులు గుర్తించి ప్రొఫెసర్ వేణుగోపాల్ రావుకు అవార్డును ప్రకటించారు. కోయంబత్తూర్ లో ఇటీవల జరిగిన గ్లోబల్ కాంక్లేవ్ ఆన్ సస్టైనబుల్ డెవలప్మెంట్ సదస్సులో 39వ సమగ్ర జాతీయ అవార్డు 2026 ను సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. గణేషన్ చేతుల మీదుగా ప్రొఫెసర్ వేణుగోపాలరావు అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా అవార్డును, ప్రశంస పత్రాన్ని జ్ఞాపికను వేణుగోపాలరావుకు సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఆయనను ఘనంగా సత్కరించారు అనస్తీసియా వైద్యశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ వేణుగోపాలరావు అందిస్తున్న బోధనా సేవలు, పరిపాలన తీరును గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఇవే కాకుండా 2009 లో ప్రొఫెసర్ వేణుగోపాలరావు పంజాబ్ లోని లుథియానా సిఎంసి మెడికల్ కళాశాల యాజమాన్యం నుంచి మెడికల్ ఎడ్యుకేషన్, లీడర్షిప్



ప్రోగ్రాంలో భాగంగా ఫెయిమర్ ఫెలో అవార్డును కూడా అందుకున్నారు. అలాగే 2012లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తీషియాలజిస్ట్ సంఘానికి అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు.మిమ్స్ వైద్య కళాశాలకు కొద్ది సంవత్సరాలుగా డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ వేణుగోపాలరావుకు జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల మిమ్స్ వైద్య కళాశాల చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రవీణ్ వర్మ, లైఫ్ ట్రస్టీ రామకృష్ణ రాజు, డీన్ డాక్టర్ లక్ష్మీ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాయక్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురాం, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

## పరిశ్రమల స్థాపనకు అవసరమగు అనుమతులు గడువు లోపలే ఇవ్వాలి

**సింగిల్ డెస్క్ పాలసీ క్రింద 1331 దరఖాస్తులకు ఆమోదం**

**జిల్లా కలెక్టర్ - ఎస్. రాంసుందర్ రెడ్డి**



ప్రజాస్వామ్యం /విజయనగరం:

పరిశ్రమల స్థాపనకు అవసరమగు అనుమతులను నిర్ణిత గడువు లోపలే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. పరిశ్రమలకు అవసరమగు భూముల్ని ఇవ్వడానికి ఏ.పి.ఐ.ఐ.సి, రెవిన్యూ అధికారులు సానుకూలంగా ఉండాలని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ పరిశ్రమల ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడి వారికి ఎటువంటి సహకారం జిల్లా యంత్రాంగం నుండి అవసరమో తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయడానికి, ఎటువంటి సమస్యలు ఉన్నాయని అడిగారు. అనుమతులన్నీ గడువు లోపాలే ఇస్తామని, భూ సమస్యలను కూడా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. సింగల్ విండో విధానం ద్వారా అనుమతుల కోసం జనవరి 21 నుండి మార్చి 17 వ తేదీ వరకు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 1359 దరఖాస్తులు అందగా 1331 దరఖాస్తులకు అనుమతులు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా పి.ఎం.ఈ.జి.పి క్రింద 2025-26 సంవత్సరానికి 499 దరఖాస్తులు అందాయని తెలిపారు. బ్యాంకు లకు 387 దరఖాస్తులను పంపడం జరిగిందని, మొత్తం 270 దరఖాస్తులు గ్రౌన్డింగ్ పూర్తయ్యాయి అన్నారు. ఈ సమావేశం లో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం. వి. కరుణాకరన్ , ఏ పి ఐ ఐ సి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**మొక్కజొన్న పంటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**

## ప్రకటించిన మద్దతు ధర చెల్లించి రైతులను వెంటనే ఆదుకోవాలి

ప్రజాస్వామ్యం /పాచిపెంటమార్చి 24: ప్రకటించిన మద్దతు ధరకు, కొనుగోలు కేంద్రాలను తెరచి దళారుల నుంచి రైతులను వెంటనే కాపాడాలని కోరుతున్న రైతులు. రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్న రైతులు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో. పాచిపెంట మండలం పాంచాలి వద్ద రైతు సంఘం నాయకులు గన్ను బంగారాజు, జవ్వాది తిరుపతిరావు, జవాది పైడ్రాజు, సలాది త్రినాధ ఆధ్వర్యంలో. నిరసన కార్యక్రమం చేపట్టన రైతులు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు జవ్వాది తిరుపతిరావు, గన్ను బంగారు రాజు మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు ప్రభుత్వం 100విస్త్ర గాను, 2,400మద్దతు ధర ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చెయ్యకపోవడంతో వలన ప్రైవేటు వ్యాపారులు 100విస్త్ర మొక్కజొన్న 1500 నుండి 1600 రూపాయలకి కొనుగోలు చేయడంతో రైతులు లబో దీబో అంటున్నారు. తక్కువ ధరలకు అడుగుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు వెంటనే కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతులను ఆదుకోవాలి. అష్ట కష్టాలు పడి ప్రకృతి సహకరిస్తే తప్ప అప్పుల నుండి రైతు బయటపడడం కష్టమైన ఈ రోజులలో, ఒక ఎకరానికి 35వేల నుండి 40 వేల వరకు ఖర్చు అవుతుందని ఇటువంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వాన్నిదని రైతు నాయకులు అన్నారు.మాజీ సర్పంచ్ సేనాపతి నారాయణరావు మాట్లాడుతూ. ఒకపక్క ప్రకృతి విలయతాండవం ఇటీవల కురిసిన వర్షాలకు వడగళ్ల వానకు వందలాది ఎకరాలు నేల ఒరగాయని రైతుకు



అదనము ఖర్చు పెరిగిందని, దీన్ని ఆసరాగా తీసుకుని దళారులు మరింత మార్కెట్ ని కుదలు చేసే పరిస్థితి ఉంది కావున వెంటనే అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలను తెరవాలని, మొన్న అకాల వర్షాలు వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ సర్పంచ్ సేనపతి నారాయణరావు తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉందని రైతులు చేస్తున్న పోరాటానికి మేము సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ సిపిఎం ఎప్పుడు రైతుల పక్షాన నిలబడుతోందని ఇప్పటికైనా సోమనాదం కమిటీ సిఫార్సులు అమలు చేసి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేలని కోరారు

## ఉద్యానవన రంగంలో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**విభిన్న రంగాల్లో మార్పులు వచ్చినా ఉద్యాన రంగానికి తిరుగులేదు**

**చదువుతో పాటు కళలకు ప్రాధాన్యతనివ్వాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఉద్ఘాటన**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 24 : ఉద్యానవన రంగంలో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో మార్పులు వచ్చినా ఉద్యాన రంగానికి తిరుగులేదని ఉద్ఘాటించారు. మంగళవారం డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పార్వతీపురంలోని ఉద్యాన కళాశాలలో 12వ అంతర్ కళాశాల సాంస్కృతిక మరియు సాహిత్య సమ్మేళనం (2025-26) ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఌ×), కంప్యూటర్లు మరియు సాఫ్ట్వేర్ రంగాల్లో ఎన్ని విప్లవాత్మక మార్పులు వచ్చినప్పటికీ, ఉద్యాన రంగానికి ఉన్న ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత ఎప్పటికీ తగ్గదని అన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో కూడా రోగ నిర్ధారణ నుండి శస్త్ర చికిత్సల వరకు కంప్యూటర్లే చేసే రోజులు వస్తాయని, కానీ మొక్కల పెంపకం, ఉద్యాన రంగం వంటి ప్రాకృతిక అంశాల్లో మానవ ప్రమేయం,విద్యార్థుల నైపుణ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో కూడా తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. ఏ పని చేసినా అత్యుత్తమంగా చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్లాలని, ఇక్కడ ప్రదర్శించే ప్రతిభ జాతీయ స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఉద్యానవన విద్య అభ్యసించే విద్యార్థులు ప్రకృతికి అత్యంత సమీపంలో ఉండటం ఒక అదృష్టమని, ఈ రంగం మానసిక ప్రశాంతతను ఇస్తుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో కోట్లు సంపాదించిన వారు కూడా తిరిగి ప్రకృతి ఒడిలోకి (ఫార్మ్ హౌస్లు, తోటల పెంపకం) వస్తున్నారని, అందుకే హార్టికల్చర్ చదివే విద్యార్థులే రేపటి భవిష్యత్తు అని కొనియాడారుముస్తాబు కార్యక్రమంలో ఉద్యాన కళాశాల భాగస్వామ్యంజిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమం ద్వారా అనేక గ్రామాలను ఇప్పటికే సుందరీకరించామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులను కూడా ఉద్యాన మొక్కలు, పూలతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఉద్యాన విశ్వవిద్యాలయ క్యాంపస్లను కూడా అదే స్థాయిలో పచ్చదనంతో, రంగురంగుల పూల మొక్కలతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారువిద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, తమలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు కళలు, క్రీడలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ స్థాయిలో చదువుకునే రోజుల్లో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల జీవితంలో తీపి జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని అన్నారు. విద్యార్థులపై చదువుల ఒత్తిడి తగ్గించేందుకు, వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు కళలు ఒక గొప్ప సాధనమని పేర్కొన్నారు. మన్యం జిల్లాలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా "మన్యం డ్యాన్స్" మరియు "ఆనందలహరి" వంటి కార్యక్రమాలను రూపొందించామని, దీని ద్వారా విద్యార్థులు ప్రతి వారం తమ నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం కలుగుతుందని తెలిపారు. కళలు మన జీవనశైలిలో భాగం కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ఉద్యాన కళాశాలల నుండి ఎంపికై, ఇక్కడ తమ ప్రతిభను చాటిన విద్యార్థులందరినీ ఆయన అభినందించారు.అంతకుముందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు తమ కళా ప్రదర్శనలతో అలరించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ప్రదర్శనలు ఇవ్వాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, విశ్వవిద్యాలయ డీన్, ప్రజా ప్రతినిధులు, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



వీడియోలో అలా.. పోస్టులో

# ఇలా.. దిశా కోసమే చర్చంతా!

బాలీవుడ్ యంగ్ బ్యూటీ దిశా పటానీ తాజాగా చేసిన కొన్ని పబ్లిక్ యాక్ట్స్, సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. గ్లామర్ షోలో ఆమె తీసుకుంటున్న స్టాండ్ పై అనేక మంది నెటిజన్లు ఇప్పుడు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వైరల్ అయిన ఎస్కలేటర్ వీడియో ఆ చర్చలకు ప్రధాన కారణంగా నిలిచిఆ వీడియోలో దిశా ఓ ఎస్కలేటర్ పై కనిపించారు. ఆ సమయంలో ఎవరో వీడియో తీస్తున్నారని అనుమానం వచ్చిన వెంటనే ఆమె అసిస్టెంట్ దిశాను కొంచెం తిప్పి నిలబెట్టినట్లు కనిపించింది. ఆ సమయంలో ఆమె డ్రెస్ వల్ల కనిపించే బాడీని దాచే ప్రయత్నం చేసినట్లు వీడియోలో స్పష్టంగా గమనించవచ్చు. ఆ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంతో.. నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారుఅయితే అదే సమయంలో దిశా పటానీ తన అఫీషియల్ ఇన్ స్టాగ్రామ్ లో మరింత గ్లామరస్ ఫోటోలు పోస్ట్ చేయడం మరో చర్చకు దారితీసింది. ఆ ఫోటోల్లో ఆమె తన స్టైలింగ్, గ్లామర్ లుక్ ను క్లియర్ గా ప్రదర్శిస్తూ కనిపించింది. దీంతో పబ్లిక్ లో దాచే ప్రయత్నం చేస్తూ.. సోషల్ మీడియాలో మాత్రం అదే విషయాన్ని క్లియర్ గా చూపించడం ఎందుకు అనే ప్రశ్నలు ఇప్పుడు నెట్టింట వినిపిస్తున్నాయికొంతమంది అభిమానులు అయితే ఇది పూర్తిగా పర్సనల్ సెలక్షన్ అని, నటిగా ఆమెకు తన ఇమేజ్ ను ఎలా ప్రెజెంట్ చేసుకోవాలనుకుంటే అలా చేసుకునే కంప్లీట్ రైట్స్ ఉన్నాయని అంటున్నారు. ఫ్యాషన్, గ్లామర్ అనేవి సినీ ఇండస్ట్రీలో సాధారణ విషయాలు అని చెబుతున్నారు. వాటి కోసం అతిగా మాట్లాడటం అవసరం లేదని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో సెలబ్రిటీలు తమ బ్రాండ్ ను నిర్మించుకోవడానికి ఈ తరహా ఫోటోషూట్లు కామన్ అని చెబుతున్నారుఅదే సమయంలో మరోవైపు విమర్శకులు మాత్రం భిన్నంగా రెస్పాండ్ అవుతున్నారు. పబ్లిక్ ఈవెంట్స్ లో ఒక విధంగా ప్రవర్తిస్తూ, సోషల్ మీడియాలో మరో విధంగా గ్లామర్ ను ప్రోత్సహించడం సరైన మెసేజ్ కాదని అంటున్నారు. ముఖ్యంగా యూత్ పై సెలబ్రిటీల ప్రభావం ఎక్కువగా ఉండే నేపథ్యంలో.. ఇలాంటి చర్యలు ఎలా అర్థం చేసుకోవాలని క్వశ్చన్ చేస్తున్నారుకాగా.. సోషల్ మీడియా జెనరేషన్ లో సెలబ్రిటీ ఇమేజ్ మేనేజ్మెంట్ ఎంత క్లిష్టంగా మారిందో క్లియర్ గా తెలుస్తోంది. ఒక చిన్న వీడియో లేదా ఫోటో క్షణాల్లో వైరల్ అవుతూ, విభిన్న కోణాల్లో చర్చకు దారితీస్తోంది. ఏదేమైనా.. దిశా



# మాస్ మహారాజ్‌తో మిల్కీ బ్యూటీ రీయూనియన్?

టాలీవుడ్‌లో మాస్ మహారాజ్‌గా అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రవితేజ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న ఆయన ఇప్పుడు మరో ఆసక్తికరమైన సినిమాతో వార్తల్లో నిలుస్తున్నారు. డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందుతున్న ఇరుముడి అనే సినిమాలో రవితేజ నటిస్తున్నారు. ఈ సినిమా ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి చర్చకు దారితీసింది. ఈ సినిమాకు సంబంధించిన తాజా బజ్ ఇప్పుడు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది.సినీ వర్గాల్లో వినిపిస్తున్న బజ్ ప్రకారం, ఈ సినిమాలో కీలక పాత్ర కోసం మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా పేరుని పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెతో చర్చలు జరుగుతున్నాయని సమాచారం. ఈ వార్త నిజమైతే, చాలా కాలం తర్వాత రవితేజ, తమన్నా జోడీ మళ్లీ తెరపై కనిపించే అవకాశం ఉంటుంది. వీరిద్దరూ ఇంతకు ముందు బెంగాల్ టైగర్ సినిమాలో కలిసి నటించి ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. ఆ సినిమాలో వీరి కెమిస్ట్రీకి మంచి రెస్పాన్స్ రావడంతో, మళ్లీ ఈ జంట స్క్రీన్‌పై కనిపిస్తే ఫ్యాన్స్ కు మరో ట్రీట్‌గా మారే అవకాశముందిపాన్ ఇండియా స్థాయిలో తమన్నాకు క్రేజ్ప్రస్తుతం తమన్నాకు పాన్ ఇండియా స్థాయిలో మంచి క్రేజ్ ఉంది. ముఖ్యంగా ఇటీవల ఆమె వివిధ భాషల్లో చేస్తున్న ప్రాజెక్టులు, అలాగే ఓటీటీ మరియు కమర్షియల్ సినిమాల్లో కనిపిస్తున్న పాత్రలు ఆమెకు మరింత గుర్తింపు తెచ్చిపెట్టాయి. ఈ నేపథ్యంలో ఆమె ఇరుముడి ప్రాజెక్ట్‌లో భాగమైతే, ఆ క్రేజ్ సినిమాకు అదనపు బలం అవుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారుహీరోయిన్ గా ప్రియ భవానీ శంకంటాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. భారీ స్థాయి కమర్షియల్ సినిమాలను తెరకెక్కించడంలో ఈ బ్యానర్‌కు ఉన్న అనుభవం దృష్ట్యా ఇరుముడి కూడా భారీ స్థాయిలో రూపొందే అవకాశముంది. ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు జి.వి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆయన సంగీతం ఇప్పటికే అనేక భాషల్లో మంచి ఆదరణ పొందింది. అందువల్ల ఈ సినిమాకు మ్యూజిక్ కూడా ఒక ప్రధాన ఆకర్షణగా నిలవనుందిడైరెక్టర్ శివ నిర్వాణ తన సినిమాల్లో ఎమోషన్స్ కు ఎక్కువ ప్రాధాన్యమిస్తారనే పేరుంది. కుటుంబ సంబంధాలు, ప్రేమ, భావోద్వేగాలు కలిసిన కథలను ఆయన ప్రత్యేకమైన శైలిలో తెరకెక్కిస్తారు. అదే స్టైల్‌ను కొనసాగిస్తూ ఇరుముడి సినిమాను కూడా మంచి ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఓ వైపు తన స్టైల్ లో ఎమోషన్స్ ను మేళవిస్తూనే, మరో వైపు రవితేజకు సరిపోయే మాస్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా కథను రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. మొత్తం మీద స్టార్ కాస్ట్, క్రేజీ కాంబినేషన్, ప్రముఖ బ్యానర్ కలవడంతో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడుతున్నాయి. ఇక తమన్నా కూడా ఈ ప్రాజెక్టులో జాయిన్ అయితే, ఇరుముడిపై ఆసక్తి మరింత పెరగడం ఖాయమని చెప్పాలి. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# ఇండియన్ సినిమా ఫెంటాస్టిక్ ఫోర్!

ప్రతి ముప్పైఏళ్ల కొకసారి ట్రెండ్ మారుతూ ఉంటుంది. మేకింగ్, టేకింగ్‌లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటాయి. ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, కృష్ణంరాజు తరం నాటి ట్రెండ్ ఒకలా ఉంటే చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ తరం ట్రెండ్ ఒకలా ఉండి సినిమా ఇండస్ట్రీలో ఎన్నో విప్లవాత్మక మార్పుల్ని తీసుకొచ్చింది. అయితే పవన్ కల్యాణ్, మహేష్‌లు వచ్చాక ఆ మార్పులు మరింతగా పెరిగాయి. సరికొత్త సినిమాటిక్ అనుభూతిని అందించాయి. అయితే భారీ మార్పులు, కోట్లల్లో బడ్జెట్‌లు మాత్రం మొదలైంది ప్రభాస్, రామ్ చరణ్, ఎన్టీఆర్ తరంలోనే.ఇండియన్ సినిమా మునుపటితో పోలిస్తే చాలా మారిపోయింది. బడ్జెట్ పరంగా, వసూళ్ల పరంగా భారతీయ సినిమా ఇప్పుడు ఊహించని స్థాయి మార్పులకు నిలువెత్తు రూపంగా కనిపిస్తోంది. బడ్జెట్‌లే కాకుండా ప్రేక్షకులని ఆశ్చర్యపరిచే స్థాయిలోనూ, వసూళ్ల పరంగానూ సరికొత్త బౌండరీస్‌ని దాటేస్తోంది. ఈ మార్పుకు ప్రధాన కారణంగా నిలిచినవి ఫెంటాస్టిక్ ఫోర్. అవే బాహుబలి 2, కేజీఎఫ్ 2, పుష్ప 2, ధురంధర్ 2.అయితే ఈ భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది మాత్రం ప్రభాస్ నటించిన –బాహుబలి 2–. బడ్జెట్, లార్జర్ దెన్ లైఫ్ మూవీస్ తీయడానికి, అలాంటి ఆలోచన కూడా చేయని రోజుల్లో మనం కూడా హాలీవుడ్ రేంజ్ సినిమాలు తీయగలమని, కోట్లల్లో వసూళ్లని రాబట్టగలమని ఈ సినిమాతో –బాహుబలి 2– టీమ్ నిరూపించి యావత్ భారతీయ సినిమాకు సరికొత్తగా నూతన జవసత్వాలని అందించి ప్రయోగాలకు, లార్జర్ దెన్ లైఫ్ సినిమాలకు సిద్ధం కండని పిలుపునిచ్చింది. ఈ సినిమా ఇచ్చిన ధైర్యంతోనే ఇప్పుడు భారీ బడ్జెట్ ఈ సినిమా ఇచ్చిన ధైర్యం వల్లే –కేజీఎఫ్ 2– తెరపైకొచ్చింది. యష్, ప్రశాంత్ నీల్ చేసిన సహసం దక్షిణాది సినిమా సత్తాల ఏంటో యావత్ భారతానికి –బాహుబలి 2– తరువాత తెలియజెప్పేలా చేసింది. మదర్ సెంటిమెంట్ నేపథ్యంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందిన బ్లాక బస్టర్ల తరువాత దక్షిణాది నుంచి వచ్చిన భారీ యాక్షన్ డ్రామా –పుష్ప 2–. సుకుమార్ డైరెక్షన్‌లో అల్లు అర్జున్ నటించిన ఈ సినిమాకు భారీ బడ్జెట్, లార్జర్ దెన్ లైఫ్ మూవీగా తెరపైకి రావడానికి ఫస్ట్ పార్ట్ 350 కోట్లు మాత్రమే రాబడితే –కేజీఎఫ్ 2– స్ఫూర్తిగా భారీ మార్పులతో విడుదలైన –పుష్ప 2– ఎవరూ ఊహించని విధింగా రూ.1600 కోట్లకు మించి వసూళ్లని సాధించడం

సోషల్ మీడియాలో స్టార్...

# ఇన్‌స్టాగ్రామ్‌తో భారీగా సంపాదిస్తున్న బ్యూటీ

తన గ్లామరస్ ఫోటోలు, ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను చూసేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ పెట్టిన ఈ బ్యూటీ, నెలకు లక్షల్లో సంపాదిస్తూ అందరినీ ఆశ్చర్యపరుఎమెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన 'చిరుత' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన నేహా శర్మ, సినిమాల్లో ఆశించిన స్థాయిలో హిట్లు కొట్టలేకపోయినా.. సోషల్ మీడియాలో మాత్రం కాసుల వర్షం కురిపిస్తోంది. తన గ్లామరస్ ఫోటోలు, ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను చూసేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ పెట్టిన ఈ బ్యూటీ, నెలకు లక్షల్లో సంపాదిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. వెండితెరపై అవకాశాలు తగ్గుతున్నా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఆదాయ మార్గంగా మార్చుకుని నేహా శర్మ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఆ విశేషాలు చూద్దాం.సినిమాల్లో రాని లాభం ఇక్కడ వస్తుందినేహా శర్మ కెరీర్ చూస్తే బాలీవుడ్, టాలీవుడ్‌లో కొన్ని సినిమాలు చేసినా ఆమెకు పెద్దగా బ్రేక్ రాలేదు. రాజకీయ నేపథ్యం ఉన్న కానీ, సినిమాల సక్సెస్ రేటుతో సంబంధం లేకుండా కేవలం గ్లామర్‌తో నెలకు దాదాపు 7 లక్షల రూపాయలకు పైగా సంపాదిస్తోందంటే ఆమె క్రేజ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. సినిమాల్లో ఫెయిలైనా ఫేమ్ ఉంటే చాలు ఏదో ఒక రకంగా డబ్బు సంపాదించవచ్చని ఆమె నిరూపిస్తోందిసబ్‌స్క్రిప్షన్ మోడల్‌తో సరికొత్త బిజినెస్:నేహా శర్మ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ కోసం నెలకు 290 రూపాయల సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ పెట్టింది. ప్రస్తుతం ఆమెకు దాదాపు 2,454 మంది పెయిడ్ సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. అంటే ఎటువంటి షూటింగులు లేకపోయినా, ఇంట్లో కూర్చుని కేవలం ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూనే ఆమె భారీగా వెనకేస్తోంది. టాప్ హీరోయిన్ల రేంజ్ ఎలా ఉన్నా, వరుస ఫ్లాపుల్లో ఉన్న ఒక నటి కూడా సోషల్ మీడియా ద్వారా ఇంత ఆదాయం పొందడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింజిమ్ వీడియోలు.. హాట్ ఫోటోషూట్‌నేహా శర్మ తన సినిమాల కంటే ఎక్కువగా జిమ్ వర్కౌట్ వీడియోలు, బోల్డ్ ఫోటోషూట్‌ల ద్వారానే లక్షలాది మంది ఫాలోవర్లను సంపాదించుకుంది.



EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022